పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS

Department of Municipal Administration & Urban Development, GoAP

స. నెం.477 /మెప్మా/చంద్రన్న బీమా/2016-17, తేది.07.10.2016

సర్క్యులర్ నెం: మెప్మా – చంద్రన్న బీమా – అసంఘటిత రంగ కార్మికులు అందరికి బీమా వర్తింపు – సభ్యుల నుండి రూ. 15/- వసూలు చేయుటకై మార్గ దర్శకాలు – గురించి.

-000-

ప్రజా సాధికార సర్వే – 2016 లో భాగముగా అసంఘటిత రంగ కార్మికులను చంద్రన్న బీమా పదకములో నమోదు చేయడం జరుగుచున్నది. ఇప్పటి వరకు ప్రజా సాధికార సర్వేలో నమోదయిన అసంఘటిత రంగ కార్మికుల వివరాలను పరిశీలించగా అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు సుమారు 3 లక్షల మంది చంద్రన్న బీమాలో నమోదు కానట్లుగా తెలుస్తున్నది.

తేది. 02.10.2016 నుండి చంద్రన్న బీమా పథకము అమలు చేయు సందర్బముగా అర్హత కల్గిన అసంఘటిత రంగ కార్మికులు అందరికి సామాజిక భద్రత కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇప్పటి వరకు చంద్రన్న బీమా లో నమోదు కాని 3 లక్షల మందిని చంద్రన్న బీమాలో నమోదు చేయుటకు కమీషనర్, కార్మిక శాఖ వారు నిర్ణయము తీసుకున్నారు.

ప్రజా సాధికార సర్వేలో అసంఘటిత రంగ కార్మికులుగా నమోదయి చంద్రన్న బీమా పదకములో సభ్యత్వము తీసుకోనటు వంటి 3 లక్షల మంది సభ్యుల నుండి సంభందిత పట్టణము / మున్సిపాలిటి లో చంద్రన్న బీమా పధకము కోసము ఎంపిక చేయబడిన వెట్ టీం / స్లం లెవెల్ ఫెడరేషన్ స్థాయి నమోదు బృందం ద్వారా రూ . 15 వసూలు చేసి ,. అట్టి సభ్యులకు తేది. 02.10.2016 నుండి చంద్రన్న బీమా వర్తింప చేయాలని నిర్ణయము తీసుకోవటము జరిగినది.

కావున పధక సంచాలకులు, మెప్మా వారికీ సూచించునది ఏమనగా వెట్ టీం / స్లం లెవెల్ ఫెడరేషన్ స్థాయి నమోదు బృందం సభ్యులకు చంద్రన్న బీమా పదకములో నమోదు కాని అసంఘటిత రంగ కార్మికుల జాబితాను జిల్లా సమాఖ్య ద్వారా అందించి, సభ్యుల నుండి రూ. 15/- వసూలు చేయించి, వసూలు చేసిన నగదును TLF / SLF ఖాతాలో జమ చేయించుటకు తగు చర్యలు తీసుకోగలరు. జిల్లా స్థాయిలో ఎ.డి.యమ్.సి (ఎస్.ఎస్) మరియు మున్సిపాలిటి స్తాయిలో టి.యమ్.సి మరియు సి.ఓ లు తమ పరిధిలోని వెట్ నమోదు బృందం సభ్యుల ద్వారా తేది. 25.10.2016 లోపుగా పైన సూచించిన విధముగా సభ్యుల నుండి రూ. 15/- వసూలు చేయుట మరియు TLF / SLF ఖాతా లో జమ చేయించుటకు భాధ్యులు.

మిషన్ డైరెక్టర్ ఆ.శ.ప్ర.స

Jagadish
In Charge (SS)